క్లుప్తంగా

రక్తదానం



గార్ల: అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మహాదానం అని ఎస్సై ఎస్కె రియాజ్‌పాషా అన్నారు. శుక్రవారం గార్ల సమీపంలోని జీవంజీపల్లిలో జై బీమ్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జితేందర్ అగర్వాల్, గిన్నారపు సీతారాములు, పల్లెపంగు నాగరాజు, సాయికుమార్, చలవాది రజిత, మాగి మోహన్, పిడమర్తి నాగరాజు, దాతలు దేశపాక సాయి, వంశీధర్, గగన్‌బాబు, చిరంజీవి, నాగరాజు, రంజిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



కురవి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వాహిద్, ఉపాధ్యాయులు నరసింహాచారి, పద్మలత, యాకమ్మలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రోగ్రాం కన్వీనర్ లక్ష్మయ్య, కోకన్వీనర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.36వేల ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు గోపాల వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు గౌరోజు రవీంద్రాచారి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, మండల అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ పరామర్శించి, ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.36వేల ఫిక్స్‌డ్ బాండ్‌ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏకాంతం, భాస్కర్, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గంలో నడవాలి



గూడూరు: లంబాడ గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను, బంజారా ఔన్నత్యాన్ని చాటే విధంగా కృషి చేసిన సద్గురు శ్రీసేవాలాల్ మహారాజ్ నడిచిన బాటలోనే లంబాడ గిరిజనులు నడవాలని తహసీల్దార్ శ్వేత, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎన్‌టీపీఎస్, టీబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరశురాములు, నాయకులు బానోతు రామన్ననాయక్, భూక్య సురేష్‌నాయక్, మాజీ ఎంపీపీ చెల్పూరు వెంకన్న, పింగిళి శ్రీనివాస్, భాస్కర్ నాయక్, సర్దార్‌బాబు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడుతా..



దంతాలపల్లి: పాత పెన్షన్ పద్ధతి కోసం పోరాడతానని టీఎస్‌సీపీఎస్ ఈయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటస్వామి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండలంలో ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకను పంపాలని, గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలపై పోరాడతానని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొర్రూరు: మరమ్మతుల నేపథ్యంలో తొర్రూరు పట్టణంతోపాటు పలు గ్రామాల్లో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏడీఈ చలపతిరావు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ నుంచి మంగళకాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాలనీవాసులు శ్రీనివాస్, వెంకటేష్‌తోపాటు పలువురు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. నాలుగు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించి నేటికీ పూర్తి చేయలేదన్నారు.

చిక్కరు.. దొరకరు

- వరుస దొంగతనాలతో జనం బెంబేలు
- తాళం వేసి ఉన్న ఇళ్లు, షాపులే టార్గెట్
- పోలీసులకు సవాల్‌గా మారిన వరుస చోరీలు



ఫర్టిలైజర్ షాపులో జరిగిన చోరీపై విచారణ చేస్తున్న పోలీసులు (ఫైల్)

మరిపెడ రూరల్: మండలంలో రోజురోజుకు దొంగల బెడద ఎక్కువవుతుంది. తాళం వేసి ఉన్న ఇళ్లు, షాపులను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. వరుసగా చోటు చేసుకుంటున్న దొంగతనాలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఆరునెలల వ్యవధిలో పలు గృహాలు, మూడు షాపుల్లో చోరీలకు పాల్పడ్డారు. ఎంత బందోబస్తుగా తాళం వేసిన చిటికెలో తాళాలు, తలుపుల పగుల గొట్టి ఇళ్లు, షాపుల్లో చొరబడుతున్నారు. మండల ప్రజలు, వ్యాపారస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మరిపెడ పట్టణంలో దొంగతనాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన నిఘానేత్రాలు నిద్రావస్థలో ఉన్నాయి.

ఆరునెలల వ్యవధిలో..

పట్టణంతోపాటు మండల కేంద్రంలో 6నెలల కాలంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. గత ఏడాది అక్టోబర్, నవంబర్ నెలలో మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో పెద్దబోయిన లింగయ్యతోపాటు మరో నాలుగు ఇళ్లలో పడిన దొంగలు సుమారు రూ.10లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు. అదే ఏడాది డిసెంబర్ 24న మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఈరగాని ఉపేందర్, సుధగాని బాలాజీలు వారి ఇళ్లకు తాళం వేసి తీర్థయాత్రలకు వెళ్లగా వారి ఇరువురి ఇళ్ల తాళాలు పగులగొట్టిన దొంగలు నగదు, బంగారం. వెండి ఎత్తుకెళ్లారు .తాజాగా శనివారం ఖమ్మం–వరంగల్ హైవే రహదారి ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, లక్ష్మీదినేష్ ఎంటర్‌ప్రైజెస్ కిరాణ షాపుల్లో నగదు ఎత్తుకెళ్లారు.

పోలీసులకు సవాల్..

కొంతకాలంగా వరుస దొంగలతో చోరీలకు పాల్పడుతుండడంలో అటు గ్రామాలు, ఇటు పట్టణంలోని ప్రజలకు రాత్రి సమయంలో కంటి మీద కునుకు ఉండడంలేదు. తాళం వేసి పొరుగూరు వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్ కూత వేటు దూరంలోనే ఉన్న షాపుల్లో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ఎలాంటి ఆధారాలు దొరకకుండా పాల్పడుతున్న వరుస చోరీలతో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారనే విషయం ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి నిఘా పెంచడంతోపాటు దొంగతనాలు నియంత్రించాలని మండల ప్రజలు, వ్యాపారులు వేడుకుంటున్నారు.

నెల రోజులుగా కదలని చెత్త ట్రాక్టర్

- దుర్వాసనతో తండావాసుల ఇబ్బందులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



గృహాల మధ్య చెత్తతో నిండి ఉన్న జీపీ ట్రాక్టర్

మరిపెడ రూరల్: మరిపెడ మండలం భూక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గృహాల మధ్య ఉంచిన జీపీ చెత్త ట్రాక్టర్ నెల రోజులైన కదలడం లేదు. దీంతో చెత్త వల్ల దుర్వాసన వెదజల్లడంతో తండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే తండాలో పలువురికి జ్వరాలు వస్తున్నాయని, దీనికి తోడు తండా మధ్యలో చెత్త ట్రాక్టర్ ఉంచడం కారణంగా విపరీతమైన దోమలు వ్యాపిస్తున్నాయని వాపోతున్నారు. ఈవిషయం గ్రామ పంచాయతీ సిబ్బందికి చెప్పినప్పటికీ ట్రాక్టర్‌లో డీజిల్ లేదని, ట్రాక్టర్ స్టార్ట్ కావడం లేదని పలు రకాలుగా సమాధానం చెబుతూ దాటవేస్తున్నారే తప్పా చెత్త ట్రాక్టర్‌ను మాత్రం అక్కడి నుంచి తీయడం లేదన్నారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే గృహాల మధ్య చెత్త ట్రాక్టర్‌ను తక్షణమే తొలగించాలని భూక్యతండా ప్రజలు హెచ్చరించారు.

జవాన్ల త్యాగం వెలకట్టలేనిది



తొర్రూరు: అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న నాయకులు



బయ్యారం న్యూ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

తొర్రూరు: దేశ రక్షణలో జవాన్ల త్యాగం వెలకట్టలేనిదని బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు. పుల్వామలో అమరులైన జవాన్లను స్మరిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట జవాన్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, గట్టు రాంబాబు, శ్రావణ్, రవిబాబులు పాల్గొన్నారు.

బయ్యారం: పుల్వామ దాడిలో వీరమరణం పొందిన అమరజవాన్లకు నివాళిగా శుక్రవారం బయ్యారంలోని న్యూ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అమరజవాన్ల గౌరవార్థం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో హెచ్ఎం మద్దినేని నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చికి కనీస మద్దతు ధర కల్పించాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి



మిర్చిని పరిశీలిస్తున్న నాయకులు

కురవి: రైతులు పండించిన మిర్చి పంటకు కనీస మద్దతు ధర కల్పించి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా పంటను కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం శివారులో రైతుల మిర్చి కల్లాలను సీపీఐ బృందం పరిశీలించింది. మిర్చి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్చి పంట పండించడానికి రైతుకు ఒక ఎకరానికి రూ.1.50లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. పంటకు అయిన పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి కనిపించడంలేదని తెలిపారు. క్వింటాకు రూ.10వేలకు నుంచి రూ.12వేలు ధర పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. రెండు ప్రభుత్వాలు సమన్వయంతో రైతుల పంటను కొనుగోలు చేసి మద్దతు ధర క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, చంద్రయ్య, సూర్యనారాయణ, శరత్ పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

బయ్యారం: బయ్యారంలో ఉక్కుపరిశ్రమ నిర్మించాలని కోరుతూ ఈనెల 24న ఇల్లెందులో పలు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంను జయప్రదం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం బయ్యారంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు రాజన్న, మధు, భిక్షం, శ్రీను, సూర్యం, మురళీ తారకరామారావు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



కరపత్రాలను చూపుతున్న నాయకులు

పెద్దవంగర: వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి గెలుపునకు కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి సర్వోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలని కోరారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు భాస్కర్ చారి, రాము, ఆనంద్, సందీప్, కుమార్, అన్వేష్, ప్రశాంత్, సురేష్ పాల్గొన్నారు.

వైభవంగా సమ్మక్క–సారలమ్మ జాతర



గూడూరు: చింతలగట్టులో నైవేద్యం తీసుకువస్తున్న వడ్డెలు, పూజారులు



మహబూబాబాద్ రూరల్: నందిమేడారంలో తల్లులను తీసుకువస్తున్న పూజారులు



మహబూబాబాద్ రూరల్: మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

గూడూరు: మండలంలోని దామరవంచ, జగన్నాయకులగూడెం శివారు జాతీయ రహదారి పక్కన చింతలగట్టు వట్టివాగు ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్క–సారలమ్మ జాతర శుక్రవారం మూడోరోజు వైభవంగా కొనసాగింది. పూజారులు బోనాలు ఎత్తుకొని వచ్చి తల్లులకు నైవేద్యాలు సమర్పించారు. సీఐ సూర్యప్రకాష్, ఎస్సై గిరిధర్‌రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూశారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులోని నందిమేడారంలో సమ్మక్క–సారలమ్మ తల్లి జాతర గురువారం రాత్రి ఘనంగా జరిగింది. డప్పు చప్పుళ్ల, మంగళ వాయిద్యాలతో తల్లులను గద్దెపైకి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉమ దంపతులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

‘ఆరు గ్యారంటీ’లను అమలు చేయాలి



కేసముద్రం: మార్కెట్ యార్డులో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేసముద్రం: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20న చేపట్టనున్న ‘చలో హైదరాబాద్’ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. పేదలకు పక్కాగృహాలు ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శివారపు శ్రీధర్, బట్టు నాగేశ్వర్‌రావు, వెంకన్న, సూరయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

గూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించడంలో విఫలమైందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఈనెల 20న ‘చలో హైదరాబాద్’ సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టెం అచ్చన్న, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, పెనుక భాస్కర్, వజ్జయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కంతమహేశ్వరస్వామికి జలాభిషేకం

నెల్లికుదురు: మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గౌడకులస్తు ఆరాధ్యదైవమైన కంతమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఐదు రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహిళలు ప్రదక్షిణలు చేసి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోషణపై అవగాహన అవసరం

పెద్దవంగర: ఆరోగ్యం, పోషణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం రమణాచారి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీతులసి మండల సమాఖ్య కార్యాలయంలో మండలంలోని పలుగ్రామాల మహిళ సంఘం సభ్యులకు ఆరోగ్యం, పోషణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీసీలు సుధాకర్, సుజాత, పద్మమ్మ, ఎంఎస్‌ఏ ఆశాలత, అనిల్ పాల్గొన్నారు.

పోరాటాలే శరణ్యం

తొర్రూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలే శరణ్యమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. ఈనెల 16న హైదరాబాద్‌లో జరిగే న్యూడెమోక్రసీ రాష్ట్ర సదస్సు సందర్భంగా డివిజన్ కేంద్రంలో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్రాంనర్సయ్య, రాజమ్మ, కృష్ణమూర్తి, వెంకటయ్య, నారాయణ పాల్గొన్నారు.

డీసీసీబీ ఉద్యోగుల సంబురాలు

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులుగా, వరంగల్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడిగా మార్నేని రవీందర్ రావు పదవీ కాలాన్ని ఆరునెలలు పొడగిస్తూ రాష్ట్ర సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఉత్తర్వులను అందజేశారు. ఈనేపథ్యంలో డీసీసీబీ బ్యాంక్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు బండారి కృష్ణమోహన్, జిల్లా అధ్యక్షుడు రజిత డీసీసీబీ మహబూబాబాద్ బ్రాంచ్ ఆవరణలో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



దంతాలపల్లి: వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పిల్లల రాజు శుక్రవారం తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుతండా జీపీ రేఖ్య తండాకు చెందిన మాలోత్ దంజ్యా మానసిక దివ్యాంగుడు ఈనెల 2న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులను అడిగిన రాలేదని చెప్పారు. తండ్రి దాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు దూరం

మరిపెడ రూరల్/మరిపెడ: వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని మరిపెడ స్త్రీశక్తి భవన్ ఎంపీఎం రాములు అన్నారు. శుక్రవారం మరిపెడ స్త్రీ శక్తి భవనంలో మండల సమైక్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సంఘాల బాధ్యులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు వసంత, కృష్ణవేణి, మాధవి, సీసీలు రుక్మిణి, మంగమ్మ, పాషా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుల మృతి



భద్రయ్య (ఫైల్)



నరహరి (ఫైల్)

కురవి: సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు గోల్కొండ భద్రయ్య(104) శుక్రవారం మృతి చెందాడు. కొంత కాలంగా అస్వస్థతకు గురైన ఆయన కాంపల్లిలోని స్వగృహంలో మృతి చెందాడు. ఈయన నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలో మండలోజు నరహరి(107) శతాధిక వృద్ధుడు మృతి చెందాడు. కళ్లజోడు సైతం ఉపయోగించకుండానే పేపర్ చదివేవాడని, మృతుడి మనుమడు ఆకోజు శ్రీనివాస్ తెలిపారు.

ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి

నెహ్రూసెంటర్: ప్రేమ వివాహాలు చేసుకునేందుకు ముందుకొస్తున్న యువతను అభినందించి అండగా నిలబడాలనీ గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. కుల, మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, మహేందర్, యాకయ్య, యాకోబు, ప్రశాంత్, సురేష్, ఎల్లయ్య, నాగరాజు, గణేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి సత్కారం

తొర్రూరు: శతాధిక వృద్ధురాలిని స్థానికులు ఘనంగా సత్కరించారు. ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో దుబ్బాక వెంకటమ్మను శాలువాతో సత్కరించి పండ్లు అందించి గౌరవించారు. సుదీర్ఘ జీవన యానం చేసిన వృద్ధురాలి పాదాలను కడిగి దీవెనలు తీసుకున్నారు. వెంకటమ్మ వయస్సు ఇప్పుడు 103 ఏళ్లు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం. కుమారులు, కుమార్తెలు, మనవలు, మనవరాళ్లతో కలిపి 60 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో జలకం శ్రీనివాస్, చిత్తలూరి శ్రీనివాస్, దారం ప్రసాద్ పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత



పట్టుబడిన రేషన్‌బియ్యాన్ని చూపుతున్న అధికారులు

కేసముద్రం: అక్రమంగా రేషన్‌బియ్యాన్ని నూకలు, పిండిగా మార్పిడి చేస్తున్న ఓ రైస్ మిల్లుపై సివిల్ సప్లయిస్, టాస్క్‌ఫోర్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, 25 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం సంఘటన మండలంలోని మహముద్‌పట్నం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. అదే విధంగా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని రేషన్‌షాపులో అదనంగా 7క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమద్‌పట్నం గ్రామంలోని శ్రీవీరాంజనేయ బిన్ని రైస్ మిల్లులో తెల్లవారుజామున డీసీఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, ఏసీఎస్‌ఓ రమేష్, టాస్క్‌ఫోర్స్ సీఐ వసంత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు మిల్లులో, గిర్నిని ఏర్పాటు చేసి రేషన్ బియ్యాన్ని నూకలు, పిండిగా మార్పిడి చేస్తుండటాన్ని గుర్తించారు. అప్పటికే 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చగా, ఆ నూకలను కలుపుకుని మొత్తంగా 25 క్వింటాళ్ల 750 గ్రాముల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే మిల్లులో లభ్యమైన బస్తాలను పరిశీలించగా, రేషన్‌షాపు నుంచి బియ్యం ఇక్కడికి తరలించినట్లుగా అధికారులు గుర్తించి, వెంటనే ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని సంబంధిత రేషన్‌షాపు (24నంబర్)కు వెళ్లి తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డుల పరిశీలించగా, షాపులో అదనంగా 7క్వింటాళ్ల 5 కేజీల బియ్యం ఉండటంతో, స్వాధీనం చేసుకుని, రేషన్‌షాపును సీజ్ చేశారు. కాగా రైస్ మిల్లు యజమాని జి.ఐలయ్య, రేషన్ డీలర్ బి.శాంతిపై కేసులు నమోదు చేసినట్లు డీసీఎస్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు బాబు, నర్సింహరావు పాల్గొన్నారు.

ఉగ్గంపల్లి ఘటనపై విచారణ?

నర్సింహులపేట: మరిపెడ మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో క్రీడోత్సవాల సందర్భంగా రాత్రి క్రీడలకు వెళ్లిన విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించారనే ఘటనపై శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో విచారణ జరిపినట్లు తెల్సింది. ఈనెల 8, 9వ తేదీల్లో ఉగ్గంపల్లిలో జరిగిన క్రీడలకు హాజరైన బాలికలను రాత్రి కొందరు అసభ్యంగా ప్రవర్తించగానే, 100కు డయల్ చేశారనే ఘటన సోషల్ మీడియాలో పలు కథనాలు వచ్చిన సంగతి తెల్సిందే. జరిగిన ఘటనపై డీఈఓ ఆదేశాల మేరకు మరిపెడ మండలానికి చెందిన విద్యాశాఖ అధికారి హైస్కూల్‌లో క్రీడలకు వెళ్లిన బాలికలను రహస్యంగా రెండుగంటలపాటు విచారించినట్లు సమాచారం. క్రీడాకారిణిలపై ఇలాంటి ఘటనలు జరగకుండా బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



కురవి: విద్యార్థులు సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని షీటీం ఎస్సై సునంద సూచించారు. శుక్రవారం ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు షీటీం భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఆపద సమయంలో 100కు డయల్, షీంటీం నంబర్ 871265 6935ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్, షీటీం సిబ్బంది అరుణ, రమేశ్, భరోసా యూనిట్ రేణుక, బేబీ, సుప్రజ పాల్గొన్నారు.